చలపతిఆ రోజు వుద్యోగంలో చేర బోతున్నాడు. అదీ ఆర్.టి.సి కండక్ట రుగా ఎన్నేళ్ళనుంచో నిరుద్యోగవు

'ఎందుకేమిటి? చెప్పేనుగా చెకింగ్ జరిగితే కేసు వ్రాస్తారని. నువ్వు ఎవరిడబ్బులు వారికిచ్చేసి సిన్సియారిటీ మెయింటైన్ చేసినా ఇక్కడ ఆఫీసులో ఇవ్వవలసిన దక్షిణలు ఇవ్వక తప్పదు. ఈ విధంగా

చలపతి. డ్రైవర్ గేరేజీ లోంచి బస్సు తీసాడు. జనం విపరీతంగా ఎక్కేరు. చలపతికి అది మొదటి రోజవడంతో చార్జీషీటు చూసి టిక్కెట్లు కొట్టడం వలన చాలా సమయం వృధా అవుతోంది. ఆ

# ఇది ఒక కండక్టర్ కథ

మధుశ్రీ

దుమ్ములో దొర్లి వున్నాడేమో శుభ్రంగా స్నానం చేసి ముందురోజు టైలర్ ఇచ్చిన కాకీ బట్టలు వేసుకుని గబగబా తలదువ్వుకుని, చెప్పులేసుకుని, హడావుడిగా బయటపడ్డాడు.

ఆ బట్టలూ. బట్టలషాపులో అరువుపెట్టి కుట్టించుకున్నవే. స్టిచ్చింగ్ చార్జీకూడా ఇవ్వలేదింకా జేబులోమాత్రం ముందురోజు ఓ ఫ్రెండ్ దగ్గర అప్పుగా తీసుకున్న అయిదు రూపాయల నోటుంది.

కాంప్లెక్సుకు చేరుకున్న చలపతి హడావుడిగా ఆఫీసులోనికి అడుగు పెట్టేడు. ఆఫీసరుకు ఓ నమస్కారం పడేసి అప్పాయింట్‌మెంట్ ఆర్డర్ చూపించి, తర్వాత జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చాడు. ఆ ఆఫీసరు ఓ సీనియర్ కండక్టర్‌ని పిలిచి చలపతిని అతనికి అప్పగించి చలపతితో "మిస్టర్ చలపతీ! ఈయననీకు ప్రొసీజర్ చెబుతారు. నువ్వు ఆ విధంగా నడచుకో' అని చెప్పేడు. 'ఓ.కె. సార్! అంటూ షాలో అయ్యాడు చలపతి.


టిక్కెట్సు తీసుకునే చోట. టీ నోటు తీసుకున్న చోట. కేష్ బ్యాగ్ తీసుకున్న చోట. మరికొన్ని చోట్ల అతడు ముడుపులు చెల్లించుకోవలసి వచ్చింది. 'మనలో మనకిదేమిటి?' అని చలపతి అంటే 'ఈ ప్రొసీజర్ కూడా తెలుసుకోవోయ్' నీకిక్కడ ప్రతిరోజూ అయిదురూపాయలు ఖర్చవుతుంది. నువ్వు పాసింజర్ల దగ్గర చిల్లర ఎక్కొట్టేసి వీలయినంతగా వచ్చేటప్పుడు సంపాదించుకునిరా' (దోచుకురా). మర్నాడు మళ్ళీ మరో అయిదు రూపాయలు ఖర్చుపెట్టు. మనతోబాటు వీళ్ళూ బ్రతకద్దూమరి పాపం' అని వివరించాడు సీనియర్ కండక్టర్.

బస్సు టైం అవడంతో హడావుడిగా బయటకు రాబోతున్న చలపతిని మరో టేబుల్ దగ్గర వ్యక్తి పిలిచి' జేబులో డబ్బులున్నాయా?' అని అడిగాడు 'ఇంత క్రితం వుండేవి. ఇప్పుడు లేవు." చెప్పేడు చలపతి 'జేబులో స్వంత డబ్బులుంటే ఎంతుందో ఇక్కడ వ్రాయించుకోవాలి. లేకపోతే చెకింగులో ఆ డబ్బు చిల్లర రూపంలో కొట్టేంసిందని కేసు వ్రాస్తారు. లేకపోయినా పరవాలేదు. ఓ పదిహేను రూపాయలున్నట్లు వ్రాస్తాను.'

'ఎందుకు?'


నెలకు నూటయాభైరూపాయలు పోగొట్టుకుంటావో లేక ఈ నూటయాభైతో పాటు మూడువందలు సంపాదించుకుంటావో ఆలోచించుకో?' అన్నాడు.

మరుక్షణం పదిహేను రూపాయలు జేబులో వున్నట్లుగా వ్రాయించుకుని. అతడికివ్వవలసిన దక్షిణ డ్యూటీ దిగేక ఇస్తానని చెప్పి బయట పడ్డాడు



హడావిడిలో చిల్లర తర్వాత ఇస్తాననేవాడు. ఆఖర్లో ఇవ్వవలసిన దానికి తగ్గించి తక్కువగా ఇచ్చేవాడు. అదేమంటే చిల్లరలేదనేవాడు.ఆ సాయంత్రం కేష్ అప్పజెప్పేసి డ్యూటీ దిగిపోయేవాడు చలపతి. ఇప్పుడతని జేబులో పదిహేను రూపాయలున్నాయి. చాలా రోజుల తర్వాత అతడికి నైట్ డ్యూటీ పడింది. వెళ్ళేటప్పుడే డబ్బులు బాగా మిగిలాయి. ఓ బస్సు డిపోలో మరొక కండక్టర్-డ్రైవర్ తో కలిసి హోటల్‌లోకి దిగాడు. చలపతి ప్లస్ ఆ బస్ డ్రైవరు. అంత క్రితమే క్యాంటీన్ కుర్రాడిని పంపంచి తెప్పించిన బాటిల్‌ను ఓపెన్ చేసాడు ఓ డ్రైవర్. చలపతి కాక మిగిలిన ఇద్దరూ సిగరెట్స్ స్మోక్‌చేస్తూ బాటిల్ వంక చూస్తున్నారు. సీల్ తీయగానే చలపతి మొహం తిప్పుకున్నాడు. మిగిలినవారి ముఖాలు ముందుకు వచ్చాయి. గ్లాసులు ఖాళీ అయ్యాయి. ఆ తర్వాత వారిబలవంతం మీద చలపతి కూడా ఓ పెగ్ అమృతాన్ని పుచ్చుకోక తప్పలేదు. తాగాక అనిపించిందతనికి రోజూ తాగాలని.

ఆ మర్నాడు బస్సు బయలుదేరేముందు డ్రైవర్‌ని అడిగాడు చలపతి. ఈ విధంగా హోటకు- మందుకు డబ్బు ఖర్చు చేస్తే ఇంట్లో పెళ్ళం పిల్లల గతేమిటని దానికి డ్రైవర్ ఇచ్చిన సమాధానమిది.




'దాండేముంది. ఇవన్నీ చేస్తున్నది మన జీతం డబ్బుల్తో కాదుగా-. జీతం ఇంట్లో ఇచ్చేసి పై డబ్బుల్తో ఇవన్నీ చేస్తుంటాం. ఈ అలవాట్లు లేనివాడు ఆ డబ్బుల్ని కూడా ఇంటికే ఖర్చు పెడతారు. ఈ అలవాట్లున్న వారిలో కొందరు జీతంలో కూడా కొంత ఖర్చుపెట్టి అదీ చాలక అప్పులు చేస్తుంటారు. వూరిని బట్టి అప్పుడప్పుడు చక్కని చుక్కలు కూడా దొరుకుతారు. నీకింకా ఇదంతా కొత్తలే. రాను రాను నీకే అర్థమవుతుంది' అన్నాడు డ్రైవర్.

బస్సు కాంప్లెక్సుకు చేరుకున్నాక కాష్ అప్పజెప్పేసి ఇంటికి వచ్చేసాడు చలపతి. ఆ రోజు అతడికి పదిరూపాయలు మాత్రమే మిగిలాయి. కేష్ అప్పజెప్పిన తర్వాత మందుఖర్చంటూ ఓ ఇరవై రూపాయలు వసూలు చేసాడు డ్రైవర్.

కొన్ని సంవత్సరాల తర్వాత విషయం ఇది. ఓ రోజు డ్యూటీ దిగిపోయే ముందు వచ్చాడు చెకింగు ఆఫీసర్- అంతా చెక్ చేసాడు. చలపతి దగ్గర అదనంగా ముప్పై రూపాయలున్నాయి.

ఈ డబ్బెక్కడిది?' ప్రశ్నించాడు ఆఫీసర్. 'నాదే డ్యూటీ ఎక్కేటప్పుడు కూడా వుంది.' 'డ్యూటీ ఎక్కే ముందు నీవద్దనున్నది పదిహేను రూపాయ లేనని వ్రాయించుకుని సంతకం చేసావు. గుర్తుందా!' అసలు డ్యూటీ ఎక్కేటప్పుడు చలపతి దగ్గరున్నది అయిదు రూపాయలే. ఆ లైన్‌లో ఎప్పుడూ పదిమించి రాలేదు. అందుకే అలా వ్రాయించు కున్నాడు. సాధారణంగా చెకింగ్‌కి ఎవరైనా వస్తే ఆ ఆఫీసర్‌కి నాలుగో-అయిదో ఇచ్చి అంతా పర్ఫెక్టుగా వుందని వ్రాయించుకోవడం ఎప్పుడూ జరుగుతున్న విషయం.


ఈ ఆఫీసర్ అవతల యునియన్‌లో వాడని చలపతికి తెలుసు. ఓ రోజు అతడు తమ యూనియన్‌లోకి రమ్మంటే రానని. అతడితో చిన్న ఘర్షణ పడ్డ విషయం కూడా చలపతి మర్చిపోలేదు. ఆ కారణంగా ఇప్పుడతను తనపై ఈ నేరాన్ని మోపి చిక్కుల్లో పడెయ్యడానికి పూనుకున్నాడని అందుకే అన్ని ఆధారాలతో వచ్చాడని అర్థమయింది చలపతికి. అందుకే లంచంగా ఓ అయిదు రూపాయ లిస్తే అది మరొక నేరంగా పరిగణించబడుతుందన్న వుద్దేశ్యంతో మౌనం వహించాడు. ఇప్పుడున్న హెడ్డాఫీసర్ కూడా అవతలి యూనియన్ వాడేనన్న సంగతి చలపతికి తెలుసు.

ఈ కారణంగా ఆ మర్నాటి నుంచి నాలుగు నెలలు సస్పెండు చేయబడ్డాడు చలపతి.


# జాతీయ భాషా సమైక్యతా గ్రంథములు

| | | |
|---|---|---|
| 30 రోజులలో | తమిళ భాష | వెల రూ. 7.50 |
| ,, ,, | హిందీ భాష | వెల రూ. 7.00 |
| ,, ,, | కన్నడ భాష | వెల రూ. 8.00 |
| ,, ,, | మలయాళ భాష | వెల రూ. 7.50 |
| ,, ,, | సంస్కృత భాష | వెల రూ. 7.00 |
| ,, ,, | ఆంగ్ల భాష | వెల రూ. 11.00 |
| ,, ,, | ఉర్దూ భాష | వెల రూ. 8.50 |
| ,, ,, | మరాఠీ భాష | వెల రూ. 6.50 |
| ,, ,, | బెంగాలీ భాష | వెల రూ. 4.50 |
| ,, ,, | పంజాబి భాష | వెల రూ. 6.00 |
| ,, ,, | గుజరాతి భాష | వెల రూ. 5.50 |
| ,, ,, | ఆంగ్ల సంభాషణము | వెల రూ. 7.30 |

పైకనుబరచిన పుస్తకములన్నీ తెలుగు మూలంగా ఇతర భాషలను వ్యాకరణ రీతిగా వ్రాయుటకు, చదువుటకు, మాట్లాడుటకు, వుపకరించు గొప్ప గ్రంథములు. పుస్తకమును కోరువారు పుస్తకము వెలతో రూ. 3.50 చేర్చి M.O పంపండి.




రూ. 19.75

## సులభముగా ఇంగ్లీషు మాట్లాడుటకు బాలాజీస్ ఈసీ వే టు స్పీక్ ఇంగ్లీష్

బడిలో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులకు, ఇంగ్లీషు చదివికూడా వ్యాకరణ సంశయము గలవారికి, వ్యాకరణ లోపములు లేకుండా సరళముగా ఇంగ్లీషు మాట్లాడుటకు వ్రాయుటకు, నేర్పించుటకు ఉపకరించే పుస్తకం! ఉద్యోగులు, వ్యాపారస్తులు, ఇంగ్లీషులో ఎక్కువ పరిజ్ఞానము లేనివారికి, తెలుగుద్వారానే వ్యాకరణ బద్ధంగా ఇంగ్లీషు నేర్చుకొనుటకు ఇది ఒక మంచి సాధనము! ఈ పుస్తకం చదవడం ప్రారంభించగానే..... మీతో బాటుగా ఒక ఉపాధ్యాయుడు తోడున్నట్లే మీరు భావించగలరు!

మీ ఊరిలోని అన్ని బుక్‌షాపుల లోనూ లభిస్తుంది.

ఈ పుస్తకమును కోరువారు పుస్తకము వెలతో రూ. 4.50 చేర్చి M.O పంపండి.
వివరములకు :
బాలాజీ పబ్లికేషన్స్
103 పైక్రాఫ్ట్స్ రోడ్డు, మద్రాసు-600 014

**BALAJI PUBLICATIONS**
**103, PYCROFTS ROAD MADRAS-600 014**